జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 15 ఏప్రిల్ 2026 పేజీలు : 14





2 లో..

ఘనంగా రాజ్యాంగ నిర్మాత భీమ్ రాం జయంతి వేడుకలు .

# అంబేద్కర్ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు ఏర్పాటు..

డీఈఓ ఆఫీస్ సర్కిల్ ను.. అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఘనంగా నివాళులర్పించారు.



2 లో..



## రాజ్యాంగమే దేశానికి పటిష్టమైన పునాది..

కుందూరు జానారెడ్డి

2

భారతదేశం నేడు ప్రపంచంలోనే గర్వించదగ్గ ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందంటే దానికి పునాది డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు.

## అంబేద్కర్ జీవితం బావి తరాలకు స్ఫూర్తిదాయకం.. ఆర్టిసి ఆర్ ఎం జాన్ రెడ్డి..

నల్లగొండ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆర్టిసి నల్లగొండ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ బస్టాండ్ లో ఎస్సీ. ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు నల్లగొండ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడని ప్రతి ఒక్కరు వారి ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం భీమ్ రెడ్డి, డిపో మేనేజర్ రమణ, వెంకటమ్మ రీజినల్ ప్రెసిడెంట్ కొర్ర లింగ నాయక్, శ్రీహరి, అన్ని మల్ల నరసింహ, యారా చంద్రయ్య, హుస్సేన్ చంద్రమౌళి బాసాని వెంకటయ్య, శ్యాంసుందర్, రామలింగం, ఆర్ సుక్కో తదితరులు పాల్గొన్నారు.





2

## వేసవి ఉపశమనం...!

ఇకనుండి నిత్యం ఉచితంగా పెరుగన్నం పంపిణీ బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ ప్రారంభించిన చీఫ్ విప్, ఎమ్మెల్యే వీరేశం

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్ పల్లి, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం, ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం అనంతరం ఆయన మాట్లాడుతూ... బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నార్కెట్ పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఊశయ్య గౌడ్,వడ్డే భూపాల్ రెడ్డి, ఎల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి, ఉప సర్పంచ్ వడ్డే అండమ్మ, వార్డు సభ్యులు, గడ్డం పశుపతి,సైదులు, నాగరాజు, రవి,స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వేసవి ఉపశమనం...!

### ఇకనుండి నిత్యం ఉచితంగా పెరుగన్నం పంపిణీ

### బి ఎల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

### ప్రారంభించిన చీఫ్ విప్, ఎమ్మెల్యే వీరేశం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బిఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పెరుగన్నం పంపిణీ కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ చీఫ్ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో కలిసి ప్రారంభించారు. వివిధ పనుల నిమిత్తం మిర్యాలగూడ పట్టణానికి విచ్చేసే ప్రజల వేసవి తాపాన్ని చల్లార్చి, ఆకలి బాధ తీర్చేందుకు నిత్యం సుమారు 3000 మంది వరకు పెరుగన్నం పంపిణీ చేసేందుకు ఫౌండేషన్ నిర్వాహకులు కార్యక్రమం రూపొందించారు. ఏప్రిల్ 14 నుండి జూన్ రెండో తారీకు వరకు ఈ కార్యక్రమం మిర్యాలగూడ లోని ప్రధాన సాగర్ రోడ్డు వెంట ఉన్న ఎన్టీఆర్ కాంప్లెక్స్ వద్ద ప్రతిరోజు



మధ్యాహ్నం ఏర్పాటు చేయనున్నట్లు బి ఎల్ ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజల వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, గుడిపాటి నవీన్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, దేశిడి శేఖర్ రెడ్డి, బెజ్జం సాయి, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ నిర్మాత భీమ్ రాం జయంతి వేడుకలు .

**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:**

రాజ్యాంగం నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అందరికి ఓటు అనే ఆయుధాన్ని తీసుకొచ్చిన మేధావి డా బి ఆర్ అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలు నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామం లో అట్ట ఆసంగా నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వారి చిత్ర పఠానికి పూలాభిషేకం చేశారు. తధనంతరం ఆయన గురించి తెలిసిన మహిళలు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక గొప్ప వ్యక్తి అని వారు ఈ దేశానికి చేసిన మేలులు మరువలేనిది అని అట్టడుగు వర్గాల కోసం తన కుటుంబాన్నే త్యాగం చేసిన మహానుభావాడు అని అన్నారు. పొరుగు దేశాలలో కూడా అంబేద్కర్ అంటే యనలేని ప్రేమ ఉన్నదని తెలియచేశారు. నేటి యువత ఆయన అడుగు జాడలో నడవాలని వారి ఆశయాలు సాధించాలని మహిళలు అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు నాయకులు వివిధ శాఖ ల వారు యూత్ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## రాజ్యాంగమే దేశానికి పటిష్టమైన పునాది కుందూరు జానారెడ్డి

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

భారతదేశం నేడు ప్రపంచంలోనే గర్వించదగ్గ ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందంటే దానికి పునాది డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ రఘువీర్ బిన్నీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ వేడుకల్లో మాజీ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం,అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ జానారెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడికి స్వేచ్ఛ,సమానత్వం, అందాలనే గొప్ప సంకల్పంతో బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని రూపొందించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ సుమన్ మాట్లాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా దృక్పథం వల్లనే నేడు అణగారిన వర్గాలకు రాజకీయ,సామాజిక గుర్తింపు లభిస్తోంది.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం మాత్రమే సరిపోదు.ఆయన ఆశయాలను గుండెల్లో నింపుకుని,ఆయన చూపిన బాటలో నడవాలి.విద్యావంతులై,చైతన్యవంతులై సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ వైస్ చైర్మన్ రఘువీర్ బిన్నీ మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి పరిమితమైన వ్యక్తి కాదు,ఆయన యావత్ భారత జాతి గర్వించదగ్గ మహానేత.ఆయన పోరాట పట్టుదల నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,వైస్ చైర్మన్ రాజా ప్రసాద్,నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్,కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ,మంద



గౌతమి,పాయార్డు బాబురావు,ఆంగోతు చందులల్,మైలపల్లి జానకి,నకిరేకంటి రమణ,వి వినిష,పగడాల నాగరాజు,పట్టణ ఓబీసీ నాయకులు జంగన్న,మైనార్టీ నాయకులు ముజీబ్,యం వెంకటేష్,నకిరేకంటి సైదులు,కోదండరావ్, పాండు,చుక్క ప్రభాకర్,మర్రి నరేందర్, భూపతి రవి,పోలేని యాదగిరి ఆదాసు విక్రమ్,నక్క కిశోర్,అందుగుల రాజీవ్ రాహుల్,పెరిపోగు రాజేష్,కొమ్ము ఉదయ్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

### అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు ఏర్పాటు..

### డీఈఓ ఆఫీస్ సర్కిల్ ను..

### అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం..

**నల్గొండ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి



ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఈఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బొట్టుగూడ



ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా ,ఇంటర్ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు . యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి అన్ని కులాల, మతాల వారికి ప్రవేశం కల్పించడం జరుగుతున్నదన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వీటన్నిటి ద్వారా అందరూ చదువుకోవాలని పిలుపునిచ్చారు. డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధిపరిచి సుందరీకరించి అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు..రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# ఖానాపురంలో ఘనంగా 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు



**అనంతగిరి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం ఎస్సీ కాలనీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ లాజర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాజర్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. రాజ్యాంగం అందించిన హక్కులను సక్రమంగా వినియోగించుకుంటూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. నాయకులు కూడా అంబేద్కర్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా గ్రామస్తులతో కార్యదర్శి అక్షయతేజ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల సభ్యులు ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు సభ్యురాలు గాదే కల్పన, ఎమ్మార్పీఎస్ నాయకులు సహదేవ, ఏఎన్ఎం పద్మావతి, అంగన్వాడీ టీచర్ దేవేంద్ర, ఆశా వర్కర్లు ముత్యాల రాణి స్వాతి పాల్గొన్నారు.

# ఘనంగా డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**నాగార్జునసాగర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు హిల్ కాలనీ బస్ స్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకొని హిల్ కాలనీ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.మాల మహానాడు టౌన్ సెక్రెటరీ యాళ్ల విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరికృష్ణ,మాల మహానాడు టౌన్ ప్రెసిడెంట్(5 వ వార్డ్ కౌన్సిలర్) సాగర్ బాబు,మైనారిటీ అసోసియేషన్ సభ్యులు మహమ్మద్ గని,మహారాజుల సేవా సంఘం సభ్యులు జి బద్రి లు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలఅభ్యున్నతికి,సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని,కొనియాడారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అయిన భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపారమని ముఖ్యంగా నిమ్న వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

# ఆస్క్ ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ ప్రారంభం

## విద్యా మూలాలను సమాజంలోకి పంపించాలనే ఉద్దేశమే ఆస్క్ లక్ష్యం

## ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## ఆస్క్ అధ్యక్షులు బల్గూరి స్నేహ దుర్గయ్య

**కోదాడ టౌన్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి):**

కోదాడ.విద్యా మూలాలను సమాజంలోకి పంపించాలనే ఉద్దేశమే ఆస్క్ లక్ష్యం అని ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్ ) ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్, టీజీ ఆర్జెసి కోచింగ్ సెంటర్ ప్రారంభం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెస్ కళాశాల ఆవరణలో మంగళవారం ఆస్క్ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్క్ అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య, ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, షేకు శ్రీనివాసరావు పాల్గొన్నారు. కోచింగ్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బల్గూరి స్నేహ దుర్గయ్య.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ ఆస్క్ ఇన్స్టిట్యూట్ ని గత 15 సంవత్సరాలుగా నిర్వీర్యము లేకుండా ఉచిత కోచింగ్ సెంటర్ నడవడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను ఉపయోగించుకొని మంచి ర్యాంకులు సాధించి కళాశాలలో సీటు సంపాదించుకోవాలని కోరారు. అనంతరం ఆస్క్ అధ్యక్షురాలు



స్నేహ దుర్గయ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఆస్క్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బల్గూరి దుర్గయ్య, మాతంగి ప్రభాకర్ రావు, యలమర్తి శౌరి, పులి వెంకటేశ్వర్లు, బొడ్డు .హుస్సేన్, కాసాని శ్రీనివాస్ గౌడ్, కుడుముల స్వామి దాసు,శ్రీనివాస్ రెడ్డి, నందిపాటి .సైదులు, అమరబోయిన వెంకటరత్నం, చేకూరి రమేష్, మేళ్లచెరువు వీరభద్రం, గంధం బుచ్చారావు, చెరుకుపల్లి కిరణ్, మాతంగి సురేష్, కనుకు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

**హాలియా,ఏప్రిల్14(ప్రజా జ్యోతి)**

రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని పేదలు దళితులు బీసీల అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హాలియా పట్టణంలో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు విగ్రహానికి చైర్మన్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రత్న,రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,కౌన్సిలర్



బొంగరాల యేసు రాజు,కౌన్సిలర్ల ముఖ్య సలహాదారులు నకిరేకంటి సైదులు,మజాహర్ మొహినుద్దీన్, చిట్టిప్రోలు కరుణాసాగర్,ఎడవల్లి రంజిత్,కాంగ్రెస్ నాయకులు కూన్ రెడ్డి కృష్ణారెడ్డి,కొమ్మనబోయిన శేఖర్,పొదిల కృష్ణ,తక్కెళ్ళ పల్లి సైదులు,మైనార్టీ నాయకులు మహమ్మద్ బాబుద్దీన్,షేక్ నసీరుద్దీన్,షేక్ గౌస్,యువజన కాంగ్రెస్ నాయకుడు వసంత్ కుమార్,ఎడవల్లి రాంబాబు,మధు సుడన్ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను గౌరవించడం అందరి బాధ్యత

**కోదాడ రూరల్, ఏప్రిల్ 14( ప్రజాజ్యోతి) :**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి



దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన జీవితం, నడిచిన విధానం మరియు సాధించిన విజయాలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ, రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగించడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని వక్తలు స్పష్టం చేశారు.

# స్త్రీల సమాన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్



**కోదాడ రూరల్,ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :**

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొందరి వాడు కాదు.అందరి వాడు అని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సర్పంచ్ మాట్లాడారు.భారతదేశ గమనాన్ని మార్చిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాజిక న్యాయం సాధ్యమవుతోందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా స్త్రీలకు సమాన హక్కులు కల్పించడంలో అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని, మహిళల అభ్యున్నతికి ఆయన వేసిన పునాదులు నేటికీ ఆదర్శమని కొనియాడారు. రాజ్యాంగబద్ధంగా పరిపాలన సాగిస్తూ,దేశాభివృద్ధిలో భాగస్వాములవుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.వేడుకల్లో భాగంగా జయంతి కేక్ కట్ చేసి, గ్రామ ప్రజలకు, చిన్నారులకు స్వీట్లు మరియు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్. కోటేశ్వరరావు, ఈ. శ్రీనివాసరావుతో పాటు వార్డు సభ్యులు బండి చిన్నకోటయ్య, పిడమర్తి సూర్యనారాయణ, మదూరి కృష్ణారావు, కుర్రి వెంకన్న, ఎస్. ప్రవంతి, పిడమర్తి కరుణ ఉపేందర్, జె. నాగప్రసాద్, వి. గురవయ్య, కాసాని శ్రీను, పోశం శ్రీను, వరహాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గోపి రెడ్డి, ప్రసాద్, జైపాల్, రోశయ్య, వెంకట్రావు, నాగస్వరూప్, రాము, రాంబాబు, కాంతారావు, సామేలు, రామకృష్ణ, తిరుపమ్మ, నర్సిరెడ్డి, హరిప్రసాద్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి



**నాగార్జునసాగర్ ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని 8వ వార్డు కౌన్సిలర్,నకిరేకంటి రమణ,టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సైదులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.స్థానిక పైలాన్ కాలనీలోని రామాలయం వద్ద కొబ్బరికాయ కొట్టి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ,దేశానికి అంబేద్కర్ అందించిన సేవలు వెలకట్టలేనివని,ఆయన చూపిన బాటలో నడవడం ప్రతి ప్రతి ఒక్కరి బాధ్యతను ఆయన పేర్కొన్నారు,అనంతరం బైపాస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ పొడవునా అంబేద్కర్ ఆశయాలలు ఆయన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ జానకి వెంకటేశ్వర్లు,పాండురంగ,కోడా ట్ల కుమార్,శ్రీరామ్,సాయి,రాఖీ,దాసు,రమేష్,సయ్యద్ మక్బుల్,స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు .



**నడిగూడెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:**

భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల వారికి అవకాశాలు కల్పించిన గొప్ప మహనీయులు మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల వ్యాప్తంగా వాడవాడల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ కుల మతాలకతీతంగా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా అంబేద్కర్ దేవుడిదేనని తెలిపారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం దేశ ప్రజలందరూ పనిచేయాలని కోరారు.అనంతరం జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్, తహసిల్దార్ సోమపంగు సూరయ్య,యస్ ఐ అజయ్ కుమార్,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు,మొలుగూరి సైదులు మాదిగ,ఎంఈఎస్ నాయకులు గంట పంగు నాగరాజు,వార్డు సభ్యులు దున్న లింగయ్య,దున్న మనీషా ప్రదీప్,పోలే బోయిన విజయ నాగరాజు,మామిడి రామకృష్ణ,గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్,బాణాల నాగరాజు,ఆదిమల్ల సురేష్ కుమార్,గుండు విజయ రామారావు, కాసాని శివకృష్ణ, హైమద్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు లావూరి బాలాజీ,దున్నా వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ డాక్టర్ పేరెల్లి కోటి,మాజీ సర్పంచులు దున్నా సుధాకర్,పాత కోట్ల నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ కొరట శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బోనగిరి ఉపేందర్,షేక్ జలీల్, బీఎస్పీ నాయకులు మాతంగి ఏసుబాబు,సీనియర్ పాత్రికేయులు మొలుగూరి గోపి,నిర్వాహకులు దున్న అభిమన్యు,పందిటి నవీన్ కుమార్,టిడిపి నాయకులు భూరుగడ్డ థామస్, దేవరంగుల వీరన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు దున్న అర్జున్,గంటేపంగు నాగార్జున,దున్న ప్రమోద్, గంటేపంగు నాగరాజు,దున్నా వంశీ, దున్నా రాజా, ఎంఎస్ఎఫ్ నాయకులు వేపూరి రిక్కి,ఎంవీఎఫ్ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి



**హాలియా,ఏప్రిల్14(ప్రజా జ్యోతి)**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని హాలియా పట్టణంలో మంగళవారం జెవెల్స్ మోటర్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాజ్యాంగం ద్వారానే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, దళితులకు బీసీలకు అణగారిన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కొత్త మధు, ఇంద్రయ్య,ముత్యాలు,నామాలింగయ్య,మోటమర్రి వెంకటేశ్వర్లు, శంకర్ యాదవ్,నాగయ్య, కిషోర్,రాములు,నరేందర్ రావు, శంకర్,శివ,రవి నవీన్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



నార్కట్ పల్లి, ఏప్రిల్ 14, ( ప్రజా జ్యోతి ): భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నార్కెట్పల్లి పట్టణంలో ఒక పండుగ వాతావరణం నెలకొంది . బస్టాండ్ ఆవరణలో తోరణాల అలంకరణ నీలి జెండాలతో పట్టణ మొత్తం ముస్తాబయి నాయి. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, తొండలవాయి అన్ని గ్రామాల నుండి యువకులు దళిత సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు, మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి మునుగోడు చౌరస్తా నుండి అమ్మనబోలు చౌరస్తా వరకు డీజే పాటలతో నినాదాలతో పట్టణంలో కొత్త ఉత్సాహంతో నీలి కండువాళ్ళతో ర్యాలీ నిర్వహించారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు దళిత సంఘాల నాయకులు అన్ని కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ముందుచూపుతో భారత రాజ్యాంగాన్ని నిర్మించి ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడినటువంటి ఓసీలకు మహిళలకు ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కు కల్పించి రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. నిర్వాహకులు చిరుమర్తి యాదయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చిరుమర్తి యాదయ్య అధ్యక్షత వహించారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తుంగతుర్తి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి):

భారత రాజ్యాంగ నిర్మాత భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు తుంగతుర్తి మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీలు ,ప్రజా సంఘాలు, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు, ఆయన సేవలను పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన అతి కొద్ది మందిలో అంబేద్కర్ ఒకరిని అన్నారు.అంతేకాక భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాసాధన దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనిక నాయకుడు అంబేద్కర్ అని అన్నారు మరువలేమని అన్నారు.ఆయన రచించిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.

# కో - ఆప్షన్ ఎవరికో ?

## - కౌన్సిలర్లతో సమాన హోదా
## - నాయకుల మద్దతుకు ప్రయత్నాలు చేస్తున్న ఆశావాహులు

**హాలియా,ఏప్రిల్13(ప్రజా జ్యోతి)**

మున్సిపాలిటీలకు నూతన పాలకవర్గాలు ఏర్పాటు జరిగిన తర్వాత ఇప్పుడు కోఆప్షన్ సభ్యుల తంతు మిగిలి ఉంది. ప్రతి పాలకవర్గానికి ఆ సభ్యుల ఎంపిక తప్పనిసరి కో ఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం ఈ నెల తేదీన పురపాలక శాఖ మార్గదర్శకాలిచ్చింది. పాలకవర్గ మొదటి సమావేశం నిర్వహించిన 60 రోజులలోపు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత కమిషనర్లకు సూచనలున్నాయి. ఇకా ఇప్పుడు అందరి దృష్టి కో ఆప్షన్ పదవులపై పడింది. రిజర్వేషన్ అనుకూలించక కౌన్సిలర్ పదవికి పోటీ చేసేందుకు అవకాశం కోల్పోయిన నాయకులు కో ఆప్షన్ పదవులపై కన్నేశారు. 2019




తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం ఆయా మున్సిపాలిటిల్లో గ్రేడ్ లను. బట్టి ఇద్దరి నుంచి నలుగురిని నియమిస్తారు.
కో ఆప్షన్ సభ్యత్వం కోసం అర్హత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కౌన్సిల్ ఆమోదంతో నియామకపు ప్రక్రియను పూర్తి చేస్తారు. వాస్తవానికి ఒక్కో మున్సిపాలిటీకి ఇద్దరు మాత్రమే కో ఆప్షన్ సభ్యులు ఉండాల్సి ఉన్న కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఇద్దరి కంటే ఎక్కువ మందికి అవకాశం కల్పిస్తారు. కౌన్సిలర్ హోదాతో సమానమైన కో ఆప్షన్ కోసం మైనార్టీలు మహిళా నేతలు ఎక్కువగా పోటీ పడుతున్నారు.

**4 కో ఆప్షన్ సభ్యులకు 27 మంది పోటీ**

మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న కో ఆప్షన్ పదవుల భర్తీకి ఆశావాహుల నుంచి భారీ స్పందన లభించింది. కేవలం 4 స్థానాల కోసం ఏకంగా 27 మంది పోటీ పడటం విశేషం. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ కోటాలోని ఒక స్థానం కోసం 16 మంది దరఖాస్తు చేసుకోవడంతో తీవ్ర పోటీ నెలకొంది. క్రిస్టియన్ కోటా నుంచి ఇద్దరు మాజీ ప్రజా ప్రతినిధులు పరిపాలన అనుభవం ఉన్న కోటాలోని 2 స్థానాలకు 9 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

**ఆశావాహుల్లో మాజీలు**

మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికలు స్థానిక రాజకీయాల్లో కీలకంగా మారాయి. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ప్రత్యేక పరిజ్ఞానం అనుభవం కలిగిన కోటాలో రెండు పదవుల కోసం మాజీ వార్డ్ మెంబర్లు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పోటీ పడుతున్నారు. మైనార్టీ కోటాలో ముస్లింలు క్రిస్టియన్లు పోటీ పడుతున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ఆలేరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు పాత్రికేయులు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తిరునగిరి శ్రీనివాస్ ఎర్ర జాన్సన్, కుర్షిత్ పాషా, సిరిగిరి స్వామి, ముళ్ళ కల రవి, అనుమకొండ ఉపేంద్ర చారి, దూడల సాగర్, కూళ్ల సిద్దులు, బోడ నరేష్, గుండు మహేందర్, శ్రావణ్, మధు తదితరులు పాల్గొన్నారు

# జైభీమ్.. అంటూ నిండించిన మిర్యాలగూడ

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
## హాజరైన చీఫ్ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం, పున్నా కైలాష్
## భారీ ర్యాలీ, సహపంక్తి భోజనాలు, రక్తధాన శిబిరం ఏర్పాటు





**మిర్యాలగూడ, ఏప్రిల్ 14,( ప్రజాజ్యోతి ):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మిర్యాలగూడ నీలిమయమైంది, జై భీమ్ నినాదాలతో హోరెత్తింది. సహపంక్తి భోజనాలు,రక్తదాన శిబిరాల ఏర్పాటుతో వేడుకలు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో అధ్యంతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత లు హాజరుకాగా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున హాజరైన వివిధ కుల, మత ఉద్యోగ సంఘాల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలతో ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ చౌక్ నుండి ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు జై భీమ్ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడే ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ రాజ్యాంగమే శ్రీరామరక్ష అన్నారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితమే నేడు అందరికీ సమాన హక్కులు అందుతున్నాయి అన్నారు. కానీ నేడు కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమ చూపించడం వలన అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ పాలకుల వలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు ఒరిగిందేమీ లేదన్నారు. గత పది ఏళ్లలో కార్పొరేషన్ నుండి ఒక్క రుణం కూడా ఇవ్వలేదని, పేదవారిని పారిశ్రామికవేత్తలుగా చేస్తామని నమ్మబలికి చేసిందేమీ లేదన్నారు. ఎన్నికల స్టంట్ గా దళిత బంధు అంటూ ఊదరగొట్టి సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రజాపాలన చేస్తూ అణగారిన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను క్యారీ ఫార్వర్డ్ చేసిన ఏకైక నాయకుడు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అని అన్నారు. అణగారిన వర్గాల కోసం ప్రభుత్వంతో మాట్లాడి అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. నిరంతరం ప్రజాసేవ ధ్యేయంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆలోచన విధానం ఉంటుందని, అలాంటి నాయకుడు తన మిత్రుడు అయినందుకు గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ చదువుకో,వ్యవస్థీకృతం అవ్వు, పోరాడు అన్న బాబాసాహెబ్ అంబేద్కర్ పిలుపును మన యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేద పిల్లలకు న్యాయమైన విద్యను అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని, అదే స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని అవి పేదవారికి అందేలా తాను కృషి చేస్తానని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.









మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో రాజకీయాలు కుల మతాలకతీతంగా ఐకమత్యంతో భాగస్వాములు కావాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని కుల సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను అభినందించారు. అనంతరం సభా ప్రాంగణంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. సమీపంలోనే రక్తదాన శిబిరాన్ని ప్రజా ప్రతినిధులు ప్రారంభించగా యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కె రాజశేఖర్ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, ఎం వి ఐ చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, సామాజికవేత్త డాక్టర్ రాజు, కస్తూరి ప్రభాకర్, తాళ్లపల్లి రవి, కొమ్ము శ్రీనివాస్, పరశురాములు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# వెంపటి గ్రామంలో మహనీయులకు ఘన నివాళి

## అంబేద్కర్, జగ్జీవన్ రావు విగ్రహాల ఆవిష్కరించిన సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, చిటిపాక ప్రభాకర్ మాదిగ

**తుంగతుర్తి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జయంతి వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిటిపాక ప్రభాకర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. గ్రామంలోని ఎస్సీ కొత్త కాలనీ నుండి మహిళా కోలాట బృందంతో గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మొదటగా బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ దాత చిటిపాక ప్రభాకర్ మాదిగ తో పాటు సర్పంచ్ ఎల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహాల కమిటీ అధ్యక్షుడు చిటపాక మహేష్ మరియు ఏవైసీ అధ్యక్షుడు తప్పట్ల దినేష్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... మహనీయులు చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందఅని పేర్కొన్నారు. అలాగే బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను యువత ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.





కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించగా, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరేందర్, ఉపసర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, మాజీ సర్పంచులు కొండగడుపుల నాగయ్య, చిటిపాక శ్రీనివాస్,ప్రస్తుత వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం మరియు నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల విలువైన పాన్ మసాలా రికవరీ







**ఆలేరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

ఆలేరు మండల సమీపంలో దొంగతనానికి గురైన కోటి రూపాయలు విలువైన పాన్ మసాలా కాటన్ లను ఆలేరు పోలీసులు పట్టుకున్నారు. ఆలేరు సిఐ యాలాద్రి మంగళవారం ఆలేరు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఢిల్లీ సమీపంలోని నోయిడా నుండి హైదరాబాదుకు కోటికి పైగా విలువైన పాన్ మసాలా కాటన్లు లోడుతో ఈనెల 8వ తేదీన కంటైనర్ బయలుదేరింది. రెండు రోజుల అనంతరం కంటైనర్ ఆచూకీ లేకుండా పోయింది. పాన్ మసాలా వినోదు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సమీపంలో చేరిన అనంతరం కంటైనర్ ఆచూకీ లేకుండా పోయిందని కంటైనర్ డ్రైవర్ సద్దాం పై అనుమానం వ్యక్తం చేస్తూ ఈనెల 12న ఆలేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కంటైనర్ డ్రైవర్ సద్దంను కాచిగూడ లో ఉన్నట్లు గుర్తించి ఈనెల 13న అదుపులోకి తీసుకొని విచారించారు. హైదరాబాద్కు చెందిన మరో వ్యక్తి సిరాజ్ తో కలిసి కంటైనర్ ను సిద్ధంను విచారించగా ఆలేరు బైపాస్ రోడ్డు పక్కన క్రషర్ మిల్లు వద్ద నిలిపి ఉంచారు హైదరాబాద్కు చెందిన సిరాజ్ తో మాట్లాడి టిసిఎంను తెప్పించాడు, సిద్ధం, సిరాజులు కలిసి కంటైనర్ లోని పాన్ మసాలా కాటన్ లను డీసీఎం లోకి చేర్చారు. ఆ వెంటనే హైదరాబాద్కు తరలించారు. విచారణలో భాగంగా హైదరాబాదు చర్లపల్లి లోని ఒక ప్రాంతంలో దాచిన 233 పాన్ మసాలా కాటన్ లను స్వాధీనం చేసుకున్నారు. మరో 66 కాటన్ లను సిరాజు విక్రయించాడు. సిరాజు పరారు లో ఉన్నాడు. సిద్ధం రిమాండ్కు పంపారు సిరాజును త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, కానిస్టేబుల్స్ అశోక్ ,మణికంఠ చంద్రశేఖర్, మహేష్, కిరణ్ తదితరులు ఉన్నారు

## అంబేద్కర్ అందరివాడు

ఆలేరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి

భారత నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని, అందరివాడని సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్, ఎస్సై అశోక్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సురపంగా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ యొక్క ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని, ప్రతి ఇంట్లో భారత రాజ్యాంగం ఉండాలని అన్నారు. ఇవాళ భారతదేశం ప్రజాస్వామ్యంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం యొక్క స్ఫూర్తి వల్లనే సాధ్యమైందన్నారు. అనంతరం రోడ్డు భద్రతలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక ఎస్సై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లూరు యాదగిరి, ఉప సర్పంచ్ వంగాల నిఖిత, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, కొంతం మోహన్ రెడ్డి, బొట్ల యాదగిరి, బోట్ల నరసింహ, కొల్లూరు మొగులయ్య, వంగపల్లి ఉప్పలయ్య, వంగపల్లి మహేందర్, బొట్ల శ్రీనివాస్, బోట్ల నరేష్, పాండు, వంగపల్లి అజయ్, వంగపల్లి శ్రీకాంత్, జహంగీర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆలేరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



కార్యక్రమంలో కౌన్సిలర్లు మౌనిక హరీష్, మరియమ్మ మార్క్, కళ్యాణి, శివ సంపత్ ఆంజనేయులు, సరిత శ్రీకాంత్, సంపత్, మేనేజర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు

## మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు

ఆలేరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి

18 సంవత్సరాలలోపు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అలా ఇచ్చినట్లయితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఆలేరు సీఐ యాదాద్రి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ముందు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెంటు లేకుండా రోడ్డుమీదికి వచ్చి వాహనాలు నడపకూడదు అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు అయితే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎస్సై వినయ్ కుమార్,జర్నలిస్టులు ఎర్ర జాన్సన్ కుర్షిత్ పాషా, సిరిగిరి స్వామి, రవికుమార్, సాగర్ ,శ్రావణ్, ఉపేంద్ర చారి, మహేందర్ ,మధు, నరేష్, ఆలేరు పట్టణవాసులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




## కొలనుపాకలో అంబేద్కర్ కు ఘన నివాళులు

**ఆలేరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. స్వాతంత్ర భారత నిర్మాణంలో ఆయన పాత్ర అపరమని సమానత్వం న్యాయం స్వేచ్ఛలకు మార్గదర్శకుడిగా నిల్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు గడ్డం నాగరాజు, బల్లెపు సంపత్ కుమార్, బంగారయ్య వెంకటేష్, గ్రామ సర్పంచ్ యాకమ్మ మాజీ ఎంపీపీ అశోక్, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, రాఘవపురం మాజీ సర్పంచ్ రాంప్రసాద్, మోత్కూర్ ఐలయ్య, చాడ రాజు, రమేష్ ,మల్లయ్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు



# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సంఘ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ముందుగా కోదాడ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ మల్లీశ్వరి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్యలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని ప్రపంచంలోకెల్లా అత్యుత్తమ రాజ్యాంగాన్ని రాసిన మహనీయులు అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు జానయ్య, ఉపాధ్యక్షులు గులాం యాజ్దని, భ్రమరాంబ, భూపాల్ రెడ్డి, హాజీ నాయక్,బాలేమియా,బిక్షం, పొట్ట జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

# కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. న్యాయవాద వృత్తిలో ఉన్న వారికి అంబేద్కర్ జీవితం ఒక స్ఫూర్తిదాయకమని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలు సమాజంలోని అట్టడుగు స్థాయి వ్యక్తికి కూడా అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సిలివేరు వెంకటేశ్వర్లు,దేవబత్తిని నాగార్జున, మురళి, హేమలత, చింతకుంట్ల రామిరెడ్డి, వెంకటాచలం, మంద వెంకటేశ్వర్లు, హుస్సేన్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం



**కోదాడ టౌన్,ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కత్రం సీతారాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సామాన్యుడికి హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పోటు రంగారావు, పైడిమర్రి సత్యబాబు, ఉపాధ్యక్షులు గుండపునేని సత్యనారాయణ,తోట రంగారావు, సంయుక్త కార్యదర్శి కోటమర్తి విద్యాసాగర్, వంగవేటి గురునాథం, ఎ.శేషగిరి రావు, ఇ.మునీంద్రా రెడ్డి ,కె.బాబు, శివాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**హాలియా,ఏప్రిల్14(ప్రజా జ్యోతి)**

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హాలియా సీఐ సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ సూచించారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హాలియా పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక యువత పలువురు నాయకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా యువత వేగంగా వాహనాలు నడపడం,మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని సూచించారు. రోడ్డు ప్రమాదాల సంఖ్య తీవ్ర స్థాయిలో ఉందని ప్రమాదాల్లో మన నుంచి వారి సంఖ్య ఎక్కువగా ఉందని వెల్లడించారు. ముఖ్యంగా యువత ఎక్కువగా



ప్రాణాలు కోల్పోతుండటానికి వేగం నిర్లక్ష్యం ప్రధాన కారణమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రణ కోసం హాలియా పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తూ నో హెల్మెట్ – నో ఎంట్రీ నినాదంతో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామాలలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ బొంగరాల ఏసు రాజు, కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు, మజాహర్ మొహినుద్దీన్ చిట్టిప్రోలు కరుణాసాగర్,పిల్లి ఆంజనేయులు, ఎడవల్లి రంజిత్,మాల మహానాడు నాయకులు నామాలింగయ్య, మోటమర్రి వెంకటేశ్వర్లు,కొల్లి మధు,కిషోర్,ముత్యాలు, రాములు,ఇంద్రయ్య పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జన్మదినం

**ఆలేరు ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని పెద్దబావి చాకంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజిరెడ్డి , పంచాయతీ కార్యదర్శి శరణ్య, వార్డు సభ్యులు గ్రామ ప్రజా సిబ్బంది పాల్గొన్నారు




# సూర్యాపేట ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సూర్యాపేట ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలు సమాజంలోని అట్టడుగు స్థాయి వ్యక్తికి కూడా అందేలా చూడటమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన్సూర్ బాయ్,రాజు,సత్యం,అలీ భాయ్,శ్రీను,పవన్,చిన్న శ్రీను,మనో,భవాని,కీర్తి,సతీష్,సత్తి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సూచిక బోర్డులు ఏర్పాటు

**నాంపల్లి, ఏప్రిల్,14 (ప్రజా జ్యోతి)**

:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండల పరిధిలో నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కే లింగారెడ్డి ఆధ్వర్యంలో రహదారుల మూలమలుపుల ప్రమాదం జరిగే స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు మరియు వేగ నియంత్రణ స్టాపర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు మూలమలుపుల వద్ద వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ వెళ్లాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పిల్లల అభివృద్ధికి పలు సూచనలు అందించిన నల్గొండ క్రైమ్ బ్రాంచ్ డిఎస్పి రవి

**అనంతగిరి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):**

అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నల్గొండ క్రైమ్ బ్రాంచ్ డిఎస్పి రవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కు అనుకూలంగా వారి యొక్క ఉద్దేశాలు నెరవేరుస్తూ అందరికీ మార్గదర్శకం తీసుకుంటూ నేటి పిల్లలే రేపటి తరం పౌరులే అంటూ,పిల్లలకు చదువు పట్ల మంచి అవగాహన కల్పించాలని,టూవీలర్ బైకులు వారి చేతికి ఇవ్వద్దు అని, వారిని సక్రమమైన బాటలో నడిపించాలని చదువు పట్ల ఆసక్తి కల్పించాలని తల్లిదండ్రులకు వారు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా మద్యానికి,మత్తుపదార్థాలకు , మొబైల్స్ కు దూరంగా ఉండాలని సూచించారు అలాగే ప్రతి విద్యార్థి నిత్యం చదువుతూ వారి యొక్క భవిష్యత్తును ముందుకు తీసుకు వెళ్లే విధంగా



తల్లిదండ్రులను ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధర్మపోరాట సమితి అధ్యక్షులు కలకొండ భరత్, గౌరవ అధ్యక్షులు కాంపాటి రవిబాబు, బొడ్డుపల్లి శ్రీనివాస్,కలకొండ ప్రభాకర్, ప్రవీణ్, నాగరాజు మేళ్లచెరువు సింధూర, కంటూ రమాదేవి, గద్దె రఘు, వెంపటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, గోడ పూరి పున్నయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు దూరం: ఎస్సై లింగారెడ్డి



నాంపల్లి,ఏప్రిల్,14(ప్రజా జ్యోతి):రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండొచ్చని నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ కె లింగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత నియమ నిభందనల గురించి అవగాహన కల్పించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ఎస్సై రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. డ్రైవింగ్ లేదా రైడింగ్ చేసేటప్పుడు ఎల్లప్పుడు సీట్ బెల్ట్ ,హెల్మెట్ ధరిస్తామని, మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో ఉన్నప్పుడు వాహనాలు నడపమని, వేగ పరిమితులను మించబోమమని ప్రతిజ్ఞ చేశారు. వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్లు ఉపయోగించకూడదు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, దళిత బహుజనులు, ప్రజా సంఘాలు నాయకులు, పోలీసు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు



**పాలకవీడు, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం, భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో "జాతీయ అగ్నిమాపక వారోత్సవాల" ను మంగళవారం నాడు, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యన్. శ్రీనివాసరాజు, సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి పి.యస్.రావ్ లు సంయుక్తంగా కార్మికులు అందరితో కలిసి సంయుక్తంగా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యన్. శ్రీనివాసరాజు మాట్లాడుతూ 2026 సంవత్సరపు జాతీయ అగ్నిమాపక వారోత్సవాల నినాదం అయిన " సురక్షితమైన పాఠశాల, సురక్షితమైన వైద్యశాల, అగ్ని ప్రమాదాల భద్రతపై అవగాహన గల సమాజం, ఇవన్నీ సమిష్టిగా అగ్ని ప్రమాదాలను నిలువరించే ముందస్తు చర్యలు " అనే నినాదం గురించి వివరిస్తూ " ముఖ్యంగా పాఠశాలలందు, ఆసుపత్రుల యందు అగ్నిప్రమాదాలను నిరోధించే పరికరాల ఏర్పాటుచేసి నిరంతరం వాటిని పర్యవేక్షించాలని, అగ్నిప్రమాదాల గురించి టీచర్లకు, విధ్యార్థులకు, హాస్పిటల్స్ సిబ్బందికి, ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కలిగించి భాధ్యత కలిగిన పౌరులుగా మలచాలని తెలియచేసారు. నిత్య జీవితంలో అన్నీ చోట్ల మనం వాడే విద్యుత్ పరికరాల విషయం లోనే కాకుండా మన పరిసరాలలో ఉపయోగంలోలేని కలప, నూనెలు, చెత్త లాంటి వాటిని తొలగించి శుభ్రపర్చాలని తెలియచేస్తూ, ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలు ఏర్పడే పరిస్థితుల గురించి అవగాహన కలిగి తాము జాగ్రత్తగా ఉండటమే కాక తమ తోటి వారిని కూడా జాగ్రత్తగా ఉంచాలని తెలియచేసారు. ఈ సంధర్భంగా సంస్థ సేఫ్టీ కన్వీనర్ మనోహర్ గౌడ్ సెక్యూరిటీ వారితో కలిసి అగ్ని మాపక పరికరాల గురించి, వాటిని ఉపయోగించే విధానాలపై అందరికీ క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ప్రమాదాలు జరుగకుండా పని ప్రదేశాలలో భద్రతా చర్యలు తీసుకున్న వారికి బహుమతుల ప్రదానం చేశారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు ఎడమ కంటి వంశీకృష్ణ జ్ఞాపకార్థం అక్కా బావ సరిత, దుబ్బా ప్రభాకర్, చెవుల వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా సతీమణి భవాని కొండ్లె కృష్ణయ్య జ్ఞాపకార్థం సతీమణి విజయలక్ష్మి, పోలిశెట్టి కృష్ణమూర్తి సీతామ్మల జ్ఞాపకార్థం సతీష్ కుమార్, విజయలక్ష్మి నాగ సాయి వినీల ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, కృష్ణమూర్తి, సెక్రటరీ కోట తిరుపతయ్య, శిరీష,జాయింట్ సెక్రటరీ బ్యాటరీ చారి, ఉమామహేశ్వరరావు, పెద్ది శేషు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పాలకవీడు, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన తహసీల్దార్ కమలాకర్ అంబేద్కర్ కు పూలమాల వేసి నివాళు అర్పించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందడంతో పాటు, ప్రతీ ఒక్కరూ తమ భాధ్యతలను కూడా గుర్తించాలన్నారు. అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతీ ఒక్కరూ నడవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు సర్పంచ్ సుజాత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి అనంతప్రకాష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నరి నాయక్, వార్డు మెంబెర్ జానీ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నాగరాజు, సోమయ్య, తదితరులు పాలుగోన్నారు.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా సీఐ ఘన నివాళి

**తుంగతుర్తి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**

మహనీయుల ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకం అని,సమానత్వం, న్యాయం, విద్య అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి అని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని వెంపటి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా అతిథులుగా విచ్చేసి మహనీయులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎస్సై కాంత్ కుమార్ తో కలిసి పూలమాలలు వేసి గౌరవం తెలిపారు. అనంతరం ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో గ్రామం నుండి రాష్ట్రస్థాయిలో సీఈసీ గ్రూప్ లు మొదటి స్థానం సంపాదించిన ఎనగందుల సాయుధ సాహిత్య నేతను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు.ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లనే ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభిస్తున్నాయ అని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి సమాజంలో మార్పుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం శాంతి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని పాల్గొన్నవారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహారావు ఆదేశాల మేరకు ఆరైవ్ లైవ్ కార్యక్రమంలో భాగంగా అధిక వేగంతో యువత ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని రాకెట్ లా స్పీడ్.. హీరోల్లా బైక్‌పై స్టంట్లు అదో సాహసంలా యువత భావిస్తున్నారని అన్నారు.తీరా ప్రమాదాల బారిన పడి.. ప్రాణాలు పోగొట్టుకొని తల్లిదండ్రులకు శోకాన్ని మిగుల్చుతున్నారనీ, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా సంస్కృతి ఇటీవల పెరగటం కలవరం కలిగిస్తోందన్నారు. తమ బిడ్డలకు తల్లిదండ్రులు కూడా తగిన విధంగా జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి తప్పట్ల ఎల్లయ్య తోపాటు గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వీరేందర్,ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, వార్డు సభ్యులు,మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిటిపాక ప్రభాకర్ మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం మరియు విగ్రహాల కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీవో భవన్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం**

**టీఎన్జీవో కోదాడ యూనిట్ అధ్యక్షుడు గడ్డం చిరంజీవి**



కోదాడ టౌన్, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని టీఎన్జీవో భవన్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ యూనిట్ అధ్యక్షులు గడ్డం చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సామాన్యుడికి హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చిత్తలూరి పద్మ,నీలగిరి రవీందర్ బాబు, నందిపాటి రవి, అక్షయ్ తేజ, దొంగరి వెంకటేష్ , వెంకట నగేష్, మహేష్ ,విక్రమ్, సైదులు, నరేష్ ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దీపకుంటలో ఘనంగా అంబేద్కర్ జయంతి - నూతన కమిటీ ఎన్నిక:

దీపకుంట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి దీపకుంట గ్రామ సర్పంచ్ గూడూరు అజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ తెలగమల్ల నరేష్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ సేవలను స్మరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకాలు కావాలి అని, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అలాగే ప్రముఖులు దొడ్డి రామ్మూర్తి, చింతపల్లి,యాదగిరి, సంద నాగయ్య, యాదగిరి, చింతపల్లి సూర్యనారాయణ పాల్గొని అంబేద్కర్ గొప్పతనం, ఆయన జీవన పోరాటం, సమాజానికి చేసిన సేవల గురించి వివరించారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి కూడా



ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా చింతపల్లి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా మాదరి కోటేశ్‌ను ఎన్నుకున్నారు. ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఈ సందర్భంగా ఎంపిక చేశారు. గ్రామసభ్యులు ఐక్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా దీప కుంట గ్రామ మాజీ సర్పంచ్ చింతపల్లి జయమ్మ పాల్గొని మాట్లాడారు.. ఈ వేడుకలు గ్రామంలో ఐక్యత, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి అని అన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్,నాయకులు ముస్తాల కిషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తో పాటు పల్స వెంకన్న,3 వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్,నాయకులు ముస్తాల కిషన్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు.ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా...



ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి, జ్యోతి కరుణాకర్,విష్ణు స్వరూప్, పిడమర్తి కళ్యాణ్, గ్యార శ్రీను,గౌస్, దైద కృష్ణ, పిట్టల నర్సి, మీసాల వెంకన్న, నిమ్మల వెంకన్న, వల్దాస్ కిరణ్, బొజ్జ ఉపేందర్, కమల్, సందీప్, రమేష్, కౌన్సిలర్ పోతరాజు అనిల్, పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి బీఆర్ అంబేద్కర్

నూతనకల్... ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):

మనసుల జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత లు అన్నారు మంగళవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేకులు కట్ చేసి అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు కల్పించాలని రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ కు మనము రుణపడి ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు కాటేపల్లి దేవకుమార్ నకరికంటి వెంకన్న సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గుగులోత్ కృష్ణ నాయక్ శంకర్ నాయక్ నాయకులు బొడ్డుపల్లి అంజయ్య గంట నాగయ్య బురెడ్డి సంజీవరెడ్డి పసుల అశోక్ యాదవ్ నకిరేకంటి మధు సురేందర్ చంద్రారెడ్డి దంతాల వెంకటయ్య రాజు మండల వైద్యాధికారి కీసర ఆశ్విత అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**పాలకవీడు, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ):**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, కులమతాలకు అతీతంగా, సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి,విద్య ద్వారానే అభ్యున్నతి సాధ్యమని నమ్మిన ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కె బాల సైదా, మహిళా కాంగ్రెస్ జ్యోతి, శ్రీకాంత్,, మల్లేష్, ప్రేమ్ కుమార్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షులు వజ్జే వీరయ్య,ప్రధాన కార్యదర్శి ఐతగాని రాంబాబు ,కోశాధికారి తల్లాడ చందన్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్ర ప్రెస్ క్లబ్(623/2013)నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.పలువురు మీడియా ప్రతినిధుల సమక్షంలో మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు,మెజారిటీ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్,బుక్క రాంబాబు, ఊటుకూరి రవీందర్,గుణగంటి సురేష్ లు వెల్లడించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వజ్జే వీరయ్య(మన తెలంగాణ)ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు(10 టివి),కోశాధికారిగా తల్లాడ చందన్(జె న్యూస్ ఎడిటర్)లను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి కమిటీని బుధవారం ప్రకటించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు మిక్కిలినేని శ్రీనివాస్ రావు,షేక్ జహంగీర్,చల్లా చంద్రశేఖర్,రాపర్తి మహేష్,చెవగాని నరేందర్,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సోనం సీడ్స్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు భారీ దిగుబడిపై ఆశలు ...

**చౌటుప్పల్ ఏప్రిల్ 14(ప్రజాజ్యోతి న్యూస్)**

చౌటుప్పల్ మండల పరిధిలోని నేలపట్ల, ఎస్ లింగోటం గ్రామాలలో సమీప రైతులకు సోనం సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతు సదస్సును ఘనంగా నిర్వహించారు. రైతులు నూతన వంగడాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. ఈ సందర్భంగా నేలపట్ల మరియు ఎస్ లింగోటం గ్రామాలకు చెందిన రైతులు చిన్న బీరయ్య,రుద్ర ప్రకాష్ రెడ్డి వ్యవసాయం పొలంలో రెండు ఎకరాలు సోనం సీడ్ వరి 111 అనే రకం సాగు చేసి మంచి ఫలితాలు సాధించారు. పంటలో ఒక్కొక్క కంకిల సుమారు 350 నుండి 400 గింజల వరకు ఉన్నాయని ఎకరానికి 30 నుండి 40 క్వింటాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు విశ్వాసం వ్యక్తం చేశారు.అది గుర్తించిన కంపెనీ ప్రతినిధులు ఏ ఎస్ ఎమ్ సురేష్ ,ఎస్ ఓ శివకుమార్ ఆధ్వర్యంలో రైతులను శాలువాతో ఘనంగా



సత్కరించారు. ఈ కార్యక్రమం సుమారు వందమంది రైతులు హాజరై కొత్త వంగడాల పైన అవగాహన పొందారు . ఈ సదస్సులో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం జై కేసారం డీలర్ కోర్పూరి సైదులు కంపెనీ ప్రజాప్రతినిధులు మరియు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ - సర్పంచ్ అవిరెండ్ల వజ్రమ్మ



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం బాదలాపురంలో సర్పంచ్ అవిరెండ్ల వజ్రమ్మ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ, జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.భారీ కేక్ కట్ చేశారు.అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తి ప్రధాత అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామస్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఝాన్సీ,ఉపసర్పంచ్ పంతంగి పద్మ, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



చిట్యాల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలం బొంగోని చెరువు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కాలనీవాసులు అనంతరం మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం మూక్‌నాయక్ పత్రికను ప్రారంభించారు,బహిష్కృత హితకారిణి సభ'ను స్థాపించారు. మహాద్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాల ద్వారా సామాజిక సమరసత కోసం పోరాడారు. స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగుల రాములు, కట్ట రవి, గుండమ్మల లింగయ్య, గంగుల మల్లయ్య, యనమల యాదగిరి, గంగుల నరసింహ, గుండుమల్ల యాదయ్య,గుండుమల్ల నరేష్, గుండుమల్ల మల్లేష్, గంగుల వెంకన్న, కట్ట యాదమ్మ, గంజి ముత్తమ్మ, ఏపూరి నవనీత, గంగుల స్వప్న, కట్ట సత్యనారాయణ, గంగుల నవనీత సన్ని తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

## మున్సిపల్ ఛైర్మన్ పందిరి గీతా రమేష్

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

చిట్యాల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మున్సిపాలిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మున్సిపల్ ఛైర్మన్ పందిరి గీతా రమేష్ అనంతరము మహనీయుల విగ్రహాల వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.తదనంతరం అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడటంతోపాటు అందరి సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజానికి సమానత్వాన్ని ప్రసాధించిన గొప్పవ్యక్తి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్, మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, బొబ్బలి సందీప రాంరెడ్డి, కోనేటి ఎల్లయ్య, దేశపాక లతా రాజేష్, జేరిపోతుల సత్యనారాయణ, నాయకులు ఎస్కే ఇబ్రహీం, లింగస్వామి, కళ్లెం నరసింహ, కళ్లెం రాజు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పలు గ్రామాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





చిట్యాల ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల మండలంలోని పలు గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద కాపర్తి లో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, ఆరెగూడెం లో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్, చిన్నకాపర్తిలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, వెలిమినేడులో సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, గుండ్రాంపల్లి లో సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న, వెంబాయి లో సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న, బోయగుబ్బలో సర్పంచ్ రేగుల గడ్డ స్వామిలు బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ఆవిర్భావం జరిగిందని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. కుల రహిత సమాజం విద్య ఆవశ్యకతపై బాబాసాహెబ్ ఆశయ సాధనకు ప్రతిన బూని సమాజంలో అందరూ సమానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఉప సర్పంచ్ లు ఓర్సు సైదులు, ఉప సర్పంచ్ ఆకుల కృష్ణ, ఉపసర్పంచ్ బొమ్మగోని లింగస్వామి, పంచాయతీ సెక్రటరీలు శ్రీధర్ రెడ్డి, శారద, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**పాలకవీడు, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు నరి నాయక్ అధ్యక్షతన అంబేత్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న గ్రహీత, మహా మేధావి, అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ,గుండ్రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్లు , కుందూరు మట్టా రెడ్డి, సురోజు ఉపేంద్ర చారి,కొండ శ్రీను, బెజ్జం సైదులు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు



**ఆలేరు ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, యాట శివ, కళ్యాణి మధు, నాయకులు బాలస్వామి, మాదాన్ని ఫిలిప్స్, పాసికటి శ్రీనివాస్, రాములు, రామకృష్ణ ,వెంకటయ్య ,ఫయజు, సత్తయ్య ,టింకు తదితరులు పాల్గొన్నారు.

### చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్...

నూతనకల్... ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని దిర్శన పల్లి ఎక్స్ రోడ్ వద్ద వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని దిర్శన పల్లి సర్పంచ్ పాండవుల లింగన్న మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు మహిళలు పెద్ద పాల్గొన్నారు



## సంస్థాన్ నారాయణపురం మండలంలో..ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 14, ( ప్రజాజ్యోతి ) : అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీలలో అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కట్ట గాలి రోషన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చులగోని గాలయ్య యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చెలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, మహమ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, అంబేద్కర్ సంఘం నాయకులు ధరణి సాయిలు, బల్లెం రామస్వామి, మందు గుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కేసారం కాలనీలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో నెత్తికళ్ళ సైదులు, మడపగల సాయిలు, ఎర్రోళ్ల శ్రీరాములు, చింతకింది బాబు, ఆర్.ఎం.పి ఎర్రోళ్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.




**సర్వేల్ గ్రామంలో..**

మండలంలోని సర్వేలు గ్రామంలో మంగళవారం అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం ఎస్సై జగన్, గ్రామ సర్పంచ్ చిలకరాజు చందన రాజు, స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు పాలకవర్గం సభ్యు లు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లం దేవి చెరువు గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో వివిధ పార్టీల నాయకులు దోనూరి నర్సిరెడ్డి, గుండు జంగయ్య సుర్వి దామోదర్ ఉప్పలపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

**పుట్టపాకలో...**

పుట్టపాక గ్రామంలో మంగళవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ, ఉప సర్పంచ్ బండమీది కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు మెరుగు సత్యం, వివిధ పార్టీల నాయకులు ఆడెపు సురేష్ కుమార్, పిట్ట పెంటయ్య, జిల్లా మార్కండేయ, చెన్నోజు బ్రహ్మచారి, గజం సత్యనారాయణ, వివిధ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు అందరికి స్ఫూర్తి దాయకం

పాలకవీడు, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి ):

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ సృష్టికర్త, భారత రత్న గ్రహీత, మహా మేధావి, అంటరానితనాన్ని నిర్మూలించి సమానత్వాన్ని చాటి చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త అని వారు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ ఏరెడ్ల సత్యన్నారాయణరెడ్డి, జాన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం:సర్పంచ్ యుగంధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):**

కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చేపట్టిన పనులను సర్పంచ్ యుగంధర్ రెడ్డి 8, 9, 10 వార్డుల్లో స్వయంగా పరిశీలించారు. కొండమల్లేపల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించి, దేవరకొండ రోడ్డులో రైస్ మిల్ వెనుక భాగంలో కొన్ని రోజులుగా పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా వార్డు ప్రజలు సర్పంచ్‌ను కలిసి మాట్లాడుతూ, గత పాలకులు పలుమార్లు సమస్యను వినిపించినప్పటికీ పట్టించుకోలేదని, దీంతో తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొన్నామని తెలిపారు. అయితే సర్పంచ్ యుగంధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత కాలనీలో చెత్త, కంప చెట్లు, పందులు, కోతులు, కుక్కల సమస్యను తొలగించడమే కాకుండా, ఇప్పుడు డ్రైనేజీ పనులు ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.సర్పంచ్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ, 8, 9, 10 వార్డులకు మాత్రమే కాకుండా గ్రామంలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొండమల్లేపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ వెంకటయ్య, బిజిలి లింగం, వస్కుల శీను, గంట మల్లేష్, డ్రైనేజీ కాంట్రాక్టర్ వెంకటేష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి గూడెంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా బిఆర్ఎస్ నాయకుల నివాళి

**ఆలేరు, ఏప్రిల్ 14: ప్రజా జ్యోతి**

భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయ సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ గారి ఆశయాలు సమాజానికి దిక్సూచిలా నిలుస్తాయని, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు బీజని బాలరాజ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ చంద్ర రెడ్డి, ముద్దేపాక నరసయ్య, ముద్దేపాక లక్ష్మయ్య, బొప్పాపురం వెంకటేష్, పిల్లిట్ల శేషాద్రి, గంగాధరి సత్తయ్య, బొడ్డు మహేందర్, ఆలేటి నరసింహులు, పర్రె అంజయ్య, ముద్దేపాక కృష్ణ, గంగాధరి సాయికిరణ్, అల్వాల చంటి తదితరులు పాల్గొన్నారు.



# మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

## చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ ఖ్యాతి పొందారు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి): బడుగు,బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని నిరూపించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్ పర్సన్,జిల్లా ఎస్పీతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.విద్యాభ్యాసం నుండే కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు.ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో

బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు రుణపడి ఉంటామన్నారు.ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదివారని అన్నారు.రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని తెలిపారు.అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు.సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.వెనుకబడిన, బడుగు, బలహీన, వెనుకబడిన, మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ. 200 కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు.ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి,గొప్ప మహనీయుడని కొనియాడారు.బడుగు, బలహీన,మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు అనేక హక్కులు కల్పించారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు.మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని అన్నారు. మహిళా



రిజర్వేషన్లు, మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు.జిల్లా కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాచరచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత గురించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి తదుపరి ఫ్లెక్సీలు,చార్టులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి,ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జిల్లా అధికారులు,సూర్యాపేట తహసీల్దార్ కృష్ణయ్య, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపాటి నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, నాయకులు బొల్లెద్దు వీరయ్య,చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి,పల్లేటి లక్ష్మణ్, టిఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్,అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని టీవీఏఈ జేఏసీ ఆర్టిజన్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి, డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు దీప్తి, సూర్యాపేట డివిజన్ చైర్మన్ గణేష్ బాబు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద విద్యుత్ ఆర్టిజన్, అన్ మ్యాన్డ్ పీస్ రేటు, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఆర్టిజన్లు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఆర్టిజన్లను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని

కోరారు. ఒకే సంస్థలో ఒకే రూలు అమలు చేయాలని అన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్యుత్ ఆర్టిజన్‌లు, బిల్ కలెక్టర్లు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నామని, వారికి స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేయాలని, విద్యార్హతలు బట్టి కన్వర్షన్ చేయాలని, కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టివిఏఈ జేఏసీ నాయకులు యాకేష్ గౌడ్, ముస్తాఫా, రవీంద్ర చారి, మల్లయ్య, రహీంఖాన్, శ్రీధర్,సూర్య,నాగన్న, రామస్వామి,నరేందర్, రమణయ్య,వీరారెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

గరిడేపల్లి, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ చిత్ర పటానికి యువకులు,గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ ఆలోచనలు,సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అంబేద్కర్ జీవితం ఆయన చేసిన సేవలను వివరించారు.ముఖ్యంగా విద్య, సామాజిక న్యాయం,సమాన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో యువత, మహిళలు,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొని,ఆయన చూపిన మార్గంలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.సుకుమార్ పందు,బి.నరేష్, బి.ఎ ే ణు, ఆ న ం ద ్ ం ా వ ు, యోగానందం,రామకృష్ణ,సురేష్,యిర్మీయా,ప్రభాకర్,వెంకటేశ్,ప్రసాద్,నాగేశ్వరరావు,శ్రీను,సుజాత,సోనీ,కవిత,మార్తమ్మ ప్రమీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# హిందువుల ఐక్యతతోనే దేశాభివృద్ధి

## - తెలంగాణ ప్రచారక్ లింగం శ్రీధర్

## విద్యానగర్ బస్తీలో ఘనంగా ఆర్ఎస్ఎస్ హిందూ సమ్మేళనం







మిర్యాలగూడ,ఏప్రిల్ 14,(ప్రజాజ్యోతి):

దేశం కోసం, ధర్మం కోసం, సంఘ అభివృద్ధి కోసం హిందువులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగితే దేశాభివృద్ధి త్వరితగతిన సాధిస్తుందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ లోని హౌసింగ్ బోర్డ్ నందు గల వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన హిందువుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. సనాతన ధర్మాన్ని కాపాడుకుంటూ యువతలో హైందవ తత్వం పై అవగాహన కల్పిస్తూ భారతదేశ హిందూ ఐక్యమత్యాన్ని బలోపేతం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు సంఘటతమై సభలు సమావేశాలు నిర్వహించుకోవాలన్నారువీరబ్రహ్మేంద్రస్వామి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విశ్వబ్రహ్మ వీరధర్మజ స్వామీజీ మాట్లాడుతూ హిందూ ఐక్యమత్యాన్ని దెబ్బతీసేందుకు అనేకమంది ముష్కరులు ప్రయత్నించినప్పటికీ మన సనాతన ధర్మాన్ని ఏమాత్రం కదిలించలేక పోయారన్నారు. అంతటి గొప్ప మహోన్నతమైన భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ హైందవ ధర్మాన్ని ప్రతి ఒక్కరు ఆచరించేలా సనాతన ధర్మాన్ని అనుసరించా లన్నారు. స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళ ప్రముఖ డాక్టర్ కళ్లెం స్వప్నమాట్లాడుతూ హైందవ సంస్కృతిని, హైందవ ధర్మాన్ని కాపాడుకోవడంలో మహిళలు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబ విలువలు తెలుసుకొని, నైతిక జీవనాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నేడు సమాజంలో జరుగుతున్న అనేక దురాగతాలను స్త్రీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీర హైందవ తత్వాన్ని ప్రచారం చేయాలన్నారు. అనంతరం విద్యానగర్ బస్తి ఆధ్వర్యంలో నిర్వహించినసాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీనివాసరావు,నగర కార్యవాహక్ సుధాకర్,తిప్పన వెంకటేశ్వరరెడ్డి, బిక్షపతి సంపత్ కుమార్, రాజా, మట్టారెడ్డి, సాదినేని శ్రీనివాస్ రావు, హనుమంత్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒక తల్లి గుండె చీల్చిన చెరువు ఘటన



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):

మండలంలోని గౌస్ కొండ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాండాల మనోహర కుమారుడు పాండాల శివ (24) చెరువులో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. శివ సోమవారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి గ్రామ చెరువులోకి పడవలో వెళ్లాడు. పడవ మునగడంతో కొద్ది సేపటికే అతని ఐదుగురు స్నేహితులు ఈత కొట్టుకుంటూ బయటకు వస్తుండగా గ్రామస్థుడు చెక్క వెంకటయ్య వారిని కాపాడాడు. అయితే శివ కనిపించకపోవడంతో సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం చెరువులో శివ మృతదేహం లభించింది. తన కుమారుడి మృతి పై అనుమానం ఉందని తల్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు

నూతనకల్.. ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది మెరుగైన సేవలు ఫలితంగా ఏప్రిల్ నెలలోనే వరుసగా రెండో సాధారణ ప్రసూతి విజయవంతంగా నిర్వహించారు. గర్భిణికి సకాలంలో వైద్య సేవలు అందించడంతో తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి కీసర ఆశ్రిత మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత ప్రసూతుల కోసం ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని సూచించారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన ఉప్పుల శైలజ ఉదయం ఐదు గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాయిన్ అయ్యారని 9 గంటలకు సాధారణ ప్రసూతి చేయడంతో మగ పాపకు జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు నర్సింగ్ సిబ్బంది, ఆశా కార్యకర్తల సమన్వయంతో ఈ విజయాన్ని సాధించామని తెలిపారు స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చరన్ నాయక్, శైలజ, ప్రియాంక, చిన్ని, జ్యోతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు..



# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



**పెన్ పహాడ్, ఏప్రిల్ 14(ప్రజా జ్యోతి):**

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు సురేష్ రావు సర్పంచ్, ఇటికాల శ్రీను అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాచారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్, పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు.హాజరై ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలననే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అన్నారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అని రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ జయంతి రోజున అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహ్మదాపురం సర్పంచ్ కొండేటి మౌనిక పవన్, ఉపసర్పంచ్ సరితా సందీప్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బొల్లక సైదులు, వార్డు సభ్యులు చిత్రం సురేందర్,పేరం మస్తాన్,పేరం శు భకీర్తి మధు, బొల్లక సొడయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**పెన్ పహాడ్ ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి):**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామసర్పంచ్ ఒగ్గు రవి, అన్నారు మంగళవారం అంబేద్కర్135 జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విగ్రహ ప్రతిష్ట కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులంతా అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి బి ఎస్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మండల ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఒగ్గు సోమన్న, టిఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి



గూడపూరి ఉపేందర్ , కమిటీ సభ్యులు కత్తి రవీందర్, గద్దల వెంకటేశ్వర్లు, నందిపాటి పెరమయ్య, ఒగ్గు ప్రవీణ్, చిన్న పంగి నాగరాజు, జేఎల్ఎం ఒగ్గు గోపి,ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు నకెరకంటి కవిత, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండేటిగోపి గ్రామ ప్రజలు యువకులు ఆశా పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మాజీ



మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ శ్రీనివాస్, కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. నేడు మనం పొందుతున్న రిజర్వేషన్ ఫలాలు ఆయన అందించినవే అన్నారు.ప్రపంచ దేశాలలో అనేక రాజ్యాంగాలను పరిశీలించి, అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహానుభావుడని



అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తూ ఆయన అడుగుజాడల్లో నడువడమే మనమిచ్చే గొప్ప నివాళి అన్నారు.అందరి భాగస్వామ్యంతో తొమ్మిదో వార్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని, సహకరించిన ప్రజాప్రతినిధులకు, వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇందుశ్రీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి,గుండగాని నాగభూషణం, విగ్రహ ఆవిష్కరణ ఆహ్వానకమిటీ అధ్యక్షులు దుబ్బాక సుదర్శన్, ఉపాధ్యక్షులు కొచ్చర్ల శివ,అనుములపురి నవీన్,దుబ్బాక జానీ, దుబ్బాక రాజు, అనుములపూరి రాంబాబు, కొచ్చర్ల మహేష్, పగడాల క్రాంతి, అనుములపురి జానకిరాములు, మద్దూరి కుమార్, అనుములపురి నాగరాజు, నిమ్మ ఇంద్రయ పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

**-ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**

**-డీజే హోరులో జెండా కర్రలతో అంబేద్కర్ జయంతి ర్యాలీ**

**-అణగారిన వర్గాల కోసం జీవితం త్యాగం చేసిన అంబేద్కర్**

**-ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చిన అంబేద్కర్**

**-జై భీమ్ నినాదాలతో మార్మోగిన నాంపల్లి మండలం**

నాంపల్లి, ఏప్రిల్, 14 (ప్రజా జ్యోతి): ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండల వ్యాప్తంగా మహనీయుల ఉత్సవ కమిటీ, దళిత బహుజనుల, అధికారుల , ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయి పంపిణీ చేశారు. మండల కేంద్రంలో సాయంత్రం మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగడి బజార్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు డీజే సప్పులతో ఆటపాటలతో టపాసులు కాల్చుతూ ఘనంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు ముఖ్యులు మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి. అంటరానితనాన్ని ఎదిరించి, విద్యుతో అద్భుతాలు సాధించి, స్వతంత్ర భారతదేశపు మొదటి న్యాయ శాఖ మంత్రిగా రాజ్యాంగ ప్రదాతగా నిలిచారు.



సమ సమాజ స్థాపనకు పునాదులు వేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి అంబేద్కర్. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు రచించారు. భారత ప్రభుత్వం ఆయనకు అత్యున్నత పురస్కారం భారతరత్న 1990లో ప్రకటించింది. అంబేద్కర్ జీవితం సామాజిక న్యాయం, విద్య మరియు ఆత్మగౌరవం కోసం చేసే పోరాటానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. తీయుడబ్ల్యూజే 143 రాష్ట్ర జర్నలిస్టుల సంఘ అధ్యక్షుడు పల్లె రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేడు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఒక్కరివాడు కాదు, అందరివాడు అని తెలిపారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్. సమానత్వం, స్వేచ్ఛ, సౌభాతృత్వం ప్రతీకగా నిలిచిన మహానుభావుడు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే పీఎం ,సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక జరుగుతుందన్నారు. స్వాతంత్ర ఉద్యమం కోసం బ్రిటిష్ వారితో పోరాడుతూనే దళితుల ఆశయ సాధన కోసం కృషి చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే 143 రాష్ట్ర జర్నలిస్టుల సంఘ అధ్యక్షుడు పల్లె రవి కుమార్ ,జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం అధ్యక్షులు గాలెంక గురుపాదం, త్రివేణి సంగం సొసైటీ చైర్మన్ ఈదశేఖర్, డిఎస్పి నాయకులు పూదరి నరసింహ, బిఆర్ఎస్ నాయకులు పూదరి సైదులు, సిపిఐ నాయకులు ఊరిపాక వెంకటయ్య,, బీసీ మహిళ అధ్యక్షురాలు బిరుదోజు యాదమ్మ, అధ్యక్షులు కోరే శ్రీను, అడ్వకేట్ కోరే కిషన్, గాదెపాక శ్రీరాములు, వేలాద్రి, అంకురం యూత్ అధ్యక్షులు గాదెపాక రవీందర్, సంజీవ, ఎదుల్ల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బుషిపాక శాంతి కుమార్, గాదెపాక శ్రీకాంత్, వెంకట్, యాదగిరి, కురుపాటి నాగరాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.